# సేమ్ నేమ్.. ఓటర్ పరేషాన్!

- ఒకే పేరుతో బరిలో పలువురు అభ్యర్థులు..
- అభ్యర్థిని వెతుక్కోవడం ఓటర్లకు పజిల్
- ప్రధాన అభ్యర్థుల ఓట్ల చీలికపై ప్రభావం
- కావాలనే ఒకే పేరున్న వ్యక్తుల పోటీ



హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల ఓటర్లకు ఈవీఎంలో అభ్యర్థుల వెతుకులాట ఓ పజిల్‌గా మారనున్నది. ప్రధాన అభ్యర్థులకు పోటీగా అదే పేరున్న వ్యక్తులు స్వతంత్రులుగా ఆయా చోట్ల పోటీ చేయడం గమనార్హం. దీంతో తాము ఓటేసే అభ్యర్థిని ఎంచుకునే విషయంలో గందరగోళం ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. ప్రధాన అభ్యర్థి ఎవరు? స్వతంత్ర అభ్యర్థి ఎవరు అనేది ఓటర్లలో అయోమయం నెలకొననున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓట్లను చీల్చి వారి విజయాన్ని ప్రభావితం చేసేలా అదే పేరున్న కొందరు వ్యక్తులు కావాలనే పోటీ చేయగా, మరికొందరు ఆ పార్టీ వ్యతిరేక పార్టీలు వెతికి మరీ అదే పేరున్న అభ్యర్థులతో నామినేషన్లు వేయించారని ప్రచారం జరుగుతున్నది. అభ్యర్థుల ఇంటి పేరు వేరైనా అసలు పేరు ఒకటే కావడంతో తలనొప్పిగా మారిందని అభ్యర్థులు లబోదిబోమంటున్నారు. ఒకే పేరున్న స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లను కొన్నిచోట్ల స్క్రూట్నీలో తిరస్కరించగా మరి కొందరు బరిలోనే ఉన్నారు. దీంతో ప్రధాన అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కొందరు అభ్యర్థుల పేరుతో పాటు ఇంటిపేరూ ఒకటే ఉండటం మరింత గందరగోళానికి దారితీయనున్నదని అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది.

## ప్రధాన అభ్యర్థులు.. అదే పేరున్న ప్రత్యర్థులు

- ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ పోటీ చేస్తుండగా.. ఏ అజయ్, కే అజయ్ పేరున్న అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో నిచిచారు.
- కొడంగల్‌లో పట్నం నరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా ప్యాట నరేందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు.
- నారాయణపేటలో ఎస్ రాజేందర్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండగా, కే రాజేందర్‌రెడ్డి ఇండిపెండెంటుగా నిలిచారు.
- హుజూర్‌నగర్‌లో శానంపూడి సైదిరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కాగా, ఏడీఆర్ నుంచి టీ సైదిరెడ్డి బరిలో ఉన్నారు.
- మహబూబ్‌నగర్‌లో మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌పై స్వతంత్ర అభ్యర్థిగా ఎం శ్రీనివాసులుగౌడ్ పోటీలో ఉన్నారు.
- ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి, ఏడీఆర్ పార్టీ అభ్యర్థిగా మన్నె లక్ష్మారెడ్డి రంగంలో ఉన్నారు.
- ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషనరెడ్డి బీఆర్ఎస్ నుంచి, కే కిషన్‌రెడ్డి ఏడీఆర్ నుంచి పోటీలో ఉన్నారు.

## నేమ్, సర్‌నేమ్.. సేమ్!

- మునుగోడులో బీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఏడీఆర్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.
- ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ పక్షాన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్వతంత్రులుగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డీ సుధీర్‌రెడ్డి నిలిచారు.
- మిర్యాలగూడలో బీ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కాగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బీ లక్ష్మారెడ్డి పోటీ చేస్తున్నారు.
- మహేశ్వరంలో బీఆర్ఎస్ నుంచి పీ సబిత, స్వతంత్ర అభ్యర్థిగా ఎం సబిత, కాంగ్రెస్ నుంచి కే లక్ష్మారెడ్డి, జనశంఖారావం నుంచి కే లక్ష్మారెడ్డి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.
- దేవరకద్రలో ఏ వెంకటేశ్వరరెడ్డి ఉండగా, అదే పేరున్న అభ్యర్థి స్వతంత్రుడి బరిలో దిగారు.
- అచ్చంపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుపై అదే పేరున్న అభ్యర్థి ఏడీఆర్ పార్టీ పక్షాన నిలిచారు.

# అదనంగా 14,500 బ్యాలెట్ యూనిట్లు


హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అవసరమైన నియోజక వర్గాలకు అదనంగా 14,500 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు పంపించారు. ఒక బ్యాలెట్ యూనిట్ కంటే ఎక్కువగా అవసరమైన 16 జిల్లాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లను పంపించారు. ఒక బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది అభ్యర్థులకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పలు నియోజకవర్గాల్లో 16 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రెండు నుంచి నాలుగు బ్యాలెట్ యూనిట్లు అవసరమని అధికారులు గుర్తించారు. ఆయా నియోజకవర్గాల అవసరాలకు అనుగుణంగా బ్యాలెట్ యూనిట్లను పంపించారు. రాష్ట్రంలో 3.26కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 2290 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరి కోసం 59,799 బ్యాలెట్ యూనిట్లు అవసరం కానున్నాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 2,985, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 2,757, హైదరాబాద్ జిల్లాలో 1,840, సిద్దిపేట 1,200, సంగారెడ్డి 1,070, ఖమ్మం జిల్లాలో 894 బ్యాలెట్ యూనిట్లు అవసరమని గుర్తించి పంపించారు.

### 1.65 కోట్ల ఓటరు స్లిప్పుల పంపిణీ

ఓటరు సమాచార పత్రాలను(ఓటరు స్లిప్పులను) క్షేత్రస్థాయి బృందాలు ఇంటింటికీ తీసుకెళ్లి అందజేస్తున్నారు. రాష్ట్రంలో 3,26,02,799 ఓటర్లకుగాను, ఇప్పటివరకు 1,65,32,040 మందికి స్లిప్పులను అందించారు. మిగిలిన వాటిని 23లోగా పూర్తి చేయాలని అధికారులను ఈసీ ఆదేశించింది. రాష్ట్రంలో 116 కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుకు సీఈసీ ఆమోదం తెలిపింది. 30న పోలింగ్ జరగనుండగా, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఈసారి దివ్యాంగులు, 80 ఏండ్లు దాటిన వారికి పోస్టల్ ఓటు హక్కు కల్పించిన నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపునకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# 30న కోర్టులకు సెలవు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 30న సాధారణ సెలవుగా ప్రకటిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 16ను వర్కింగ్ డేగా ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు ఓటింగ్‌లో పాల్గొనేలా హైకోర్టు సాధారణ సెలవు ప్రకటించడంపై న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేశారు.



విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో కాలిపోతున్న మత్స్యకారుల బోట్లు

# విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం

- 50కి పైగా బోట్లు దగ్ధం.. 40 కోట్ల ఆస్తినష్టం
- కుట్ర కోణంపై విచారణ

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 50కి పైగా బోట్లు కాలిపోగా, రూ.40 కోట్ల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. మత్స్యకారులందరూ గాఢ నిద్రలో ఉండగా ఈ ఘటన జరుగగా, గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది. ఈ ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగి ఉందా? అనే అనుమానం స్థానికుల్లో రేకెత్తుతున్నది. ఓ యూట్యూబర్ సముద్రంలో చేపల వేట గురించి స్టోరీ చేసేందుకు వీడియో చిత్రీకరించిన అనంతరం అక్కడ కొంతమంది ఆకతాయిలతో కలిసి మద్యం పార్టీ చేసుకున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం మత్తులో ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుకున్నారని, ఈ క్రమంలో ఓ రెండు పార్టీ గురించి చర్చించుకున్న సందర్భంలో గొడవకు బీజం పడి, రాడ్లు, కర్రలతో కొట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈ గొడవలో ఫిషింగ్ హార్బర్‌లో తల్వార్లు ధ్వంసమయ్యాయి. యూట్యూబర్ వీడియో రికార్డ్ చేసిన అనంతరం విదేశీ మద్యంతో పార్టీ ఇవ్వడం వెనుక కుట్ర కోణం ఉందా? అని పోలీసులు విచారిస్తున్నారు. యూట్యూబర్‌పై కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విశాఖ జేసీ విశ్వనాథం పేర్కొన్నారు. అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లాలని మంత్రి సీదిరి అప్పలరాజుకు సూచించారు. లోతైన విచారణ జరిపి కారణాలు వెలికి తీయాలని ఆదేశించారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | and to stop the trains on the call, instigation and provocation of the above leader to i.e., on 16.10.11 at 10:30 hours they all came on the Rly track by forming un lawful assembly on the Rly track stopped the up BCN goods train from 11:05 hours to 11:15 hours near the outskirts of Khanjapur village. In this case A21 to A25 arrested, Court convicted them and fine Rs.1000/- imposed each Vide CC No.470/ 2020. In the charge sheet A1 to A20 not arrested. K.Chandra shekar Rao shown as A1. | | |
| | | | 5) FIR No.91/ 2011Police Station:Govt. Railway Police, Vikarabad (No Charge sheet filed/Not charged) | U/s.147,341,447,188,109 R/w Sec.149 of IPC and Sec.150 of IR Act On 15.10.11 at 12:30hrs the complainant Sri G.T.Arsu, Dy. SS Tandur Rly Station lodged complaint stating that the Telangana political Joint action committee,TRS and some other political parties and JAC have given call for Rail roko and their leaders and provoked the general public, employees, business-man, students and others to come on the RLY track and stop the trains on the call, instigation and provocation of the above leaders and accordingly forming unlawful assembly on the RLY track stopped the BCN goods train from 10:55 hours to 11:15 hours near the out skirts of Khajapur village K.Chandra shekar Rao was shown as A-1 | | |
| | | | 6) FIR No:81/ 2011 Police Station:CCS Hyderabad (No Charge sheet filed/Not charged) | U/s.147,148,382, 149 of IPC On 10.03.2011 at 19.50hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Programme at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. K.Chandrashekar Rao shown as A-2 | | |
| | | | 7) FIR No:80/ 2011Police Station:CCS Hyderabad (No Charge sheet filed/Not charged) | U/s.147,148,382,149 of IPC On 10.03.2011 at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera(Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, K.Chandrashekar Rao was shown as A-2 | | |
| | | | 8)FIR No:79/ 2011. Police Station:CCS Hyderabad (No Charge sheet filed/Not charged) | U/s.324,147,148,324,382 of IPC On 10.03.2011 at 19.30hrs received a written complaint from Sri K.Raju S/o Bikshapathi age 29 years Occ: Journalist in TV-5 Channel, Hyderabad stating that on while he along with others were taking the Photograph of Telangana Agitators who were participated Million March Programme on seeing them all of sudden the Agitators aggressed started abusing in filthy language beat with hands gave fist blows to the above said person and they snatched P-2 Camera, 2 Mikes Cordless Mike, 3 Logos thrown in the Hussain Sagar Lake Water. K.Chandra shekar Rao shown as A-2 in the above case | | |
| | | | 9)FIR No:201/ 2009. Police Station: Chennur Ramagundam Commissionerate (No Charge sheet filed/Not charged) | U/s.143,341,188 R/w Sec.149 & Sec.109 of IPC In response to the arrest of K.Chandra shekar Rao President of TRS Party and sitting MP of Mahaboobnagar Parliamentary constituency who had given a call for fast unto death on 29.11.2009 at Siddipet of Medak district for achieving separate Telangana State. In this connection A2 to A8 have formed into an unlawful assembly violating the prohibitory orders and gathered at New bus Stand area, Chennur and staged dharna and Rastha roko and obstructed the traffic. The members of unlawful assembly also disobeyed the orders of Section 144 Cr.PC promulgated by Tahshildar, Chennur and caused annoyance to the | | |